క్లుప్తంగా

జమలాపురంలో మల్లు నందిని పూజలు


ఆలయంలో పూజలు చేస్తున్న నందిని

ఎర్రుపాలెం: మండలంలోని జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క సతీమణి నందిని బుధవారం పూజలు నిర్వహించారు. అనంతరం కొత్తగోపవరం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో ఆమె పాల్గొన్నారు. డీసీసీబీ డైరక్టర్ అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, పీసీసీ సభ్యుడు ప్రతాపరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డితో పాటు నాయకులు పాల్గొన్నారు.

బొమ్మెర రామ్మూర్తి పూజలు..
ఎర్రుపాలెం: జమలాపురం శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో బీఆర్ఎస్ మాజీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొమ్మెర రామ్మూర్తి బుధవారం సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో తన ఉద్యమ చరిత్రతో కూడిన ఎన్నికల ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. మధిర నియోజకవర్గంలో తాను పోటీ చేయడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో భారత జాగృతి మధిర నియోజకవర్గ కన్వీనర్ బొబ్బిళ్లపాటి బాబురావు, దోర్నాల దినకర్, చేకూరి నరేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

రాగమయికి టికెట్ ఇవ్వాలని పూజలు

తల్లాడ: సత్తుపలికి చెందిన మట్టా రాగమయికి సత్తుపల్లి అసెంబ్లీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ ఇవ్వాలని కోరుతూ.. తల్లాడ కాంగ్రెస్ నాయకులు బుధవారం పూజలు నిర్వహించారు. నల్గొండజిల్లా ఎర్రవరం గ్రామంలోని బాల ఉగ్ర లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి తల్లాడ నుంచి వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు దగ్గుల నాగిరెడ్డి, మారెళ్ల మల్లిఖార్జునరావు, పొన్నం కృష్ణయ్య, తాళ్ల జోసఫ్ పాల్గొన్నారు.

అధికారంలోకి రాగానే మేనిఫెస్టో అమలు

వేంసూరు: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని ఆ పార్టీ నాయకురాలు మట్టా రాగమయి అన్నారు. బుధవారం మండలంలోని దుద్దెపూడి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం గ్రామానికి చెందిన మోరంపూడి రాంబాబు, మోరంపూడి తనీష్ నూతన ట్రాక్టర్‌ను కొనుగోలు చేయగా రిబ్బన్ కటింగ్ చేసి స్వయంగా ట్రాక్టర్ నడిపారు. కార్యక్రమంలో కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

తుమ్మలను కలిసిన కాంగ్రెస్ నాయకులు

తల్లాడ: మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును బుధవారం తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు కలిశారు. ఖమ్మంలో తుమ్మలను కలిసి వారు సంఘీభావం ప్రకటించారు. సకల జనుల సమ్మెతో వచ్చిన తెలంగాణాలో పదేళ్ల పాలనలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. ఈసారి కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి, గోపిశెట్టి వెంకటేశ్వరరావు, దగ్గుల రఘుపతిరెడ్డి, దీవెల కృష్ణయ్య, కేవీ, తుమ్మలపల్లి రమేష్, గోవింద్ శ్రీను, నూకల ప్రసాద్, రామారావు, మాగంటి శ్రీను, పిన్ని హరీష్, పొన్నం కృష్ణయ్య, మారెళ్ల లక్ష్మణ్‌రావు, మల్లిఖార్జున్‌రావు, బాణోత్ నరసింహారావు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల నాయకుడికి అభినందన

సత్తుపల్లిరూరల్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం సత్తుపల్లి యూనిట్ ఉపాధ్యక్షుడిగా బూరుగు దాసు ఎన్నికయ్యారు. బుధవారం సాయంత్రం స్థానిక సంఘం కార్యాలయంలో జరిగిన అభినందన సభలో దాసును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంఘం అభివృద్ధికి తనవంతు సహకారాన్ని అందిస్తానన్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కేశవరెడ్డి, బద్రుద్దీన్, జిల్లా నాయకులు చెంచిరెడ్డి, సత్తుపల్లి యూనిట్ అధ్యక్షులు జి.కృష్ణయ్య, సాంబశివరెడ్డి, బోడేపూడి బాబు, కమలకుమారి, మాధుసూదన రాజు పాల్గొన్నారు.

వీరస్వామి మృతికి నివాళి

కల్లూరు: బీఆర్ఎస్ లోకసభా పక్షనేత, ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు వ్యక్తిగత సహాయకులు (పీఏ) జి.నాగరాజు తండ్రి గోపాలం వీరస్వామి (ఎక్స్ ఆర్మీ) బుధవారం కల్లూరులోని ఆయన స్వగ్రామంలో మృతి చెందాడు. సమాచారం అందుకున్న ఎంపీ క్యాంప్ కార్యాలయం ఇన్‌చార్జ్ కనకమేడల సత్యనారాయణ ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది, పలువురులు వీరాస్వామి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా టెలికాం సలహా మండలి సభ్యులు సింహాద్రి యాదవ్, సుధాకరాచారి, రవి, కోటేశ్వరరావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


సత్తుపల్లిటౌన్: శ్రీదుర్గాదేవి అమ్మవారిని ఊరేగింపుగా తీసుకెళ్తున్న భక్తులు


చింతకాని: మత్కేపల్లి గ్రామంలో దుర్గాదేవిని ఊరేగిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

ఘనంగా దుర్గమ్మ శోభాయాత్ర

శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లోని దుర్గాదేవి విగ్రహాలకు ఉత్సవ కమిటీ నిర్వాహకులు, భక్తులు బుధవారం శోభాయాత్ర నిర్వహించి.. సమీపంలోని కాలువలు, చెరువుల్లో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అమ్మవారికి కట్టిన చీరలు, నైవేద్యంగా ఉంచిన లడ్డూలకు కమిటీ నిర్వాహకులు వేలం పాట నిర్వహించారు. పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కొబ్బరి, అరటి ఆకులతో ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్లపై అమ్మవారిని ఉంచి డప్పులు, వాయిద్యాలతో బాణసంచాలను పేలుస్తూ, నృత్యాలను ప్రదర్శిస్తూ గ్రామాల్లోని ప్రధాన వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. దీంతో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్


వైరా: కళాకారుల ప్రదర్శన


వైరారూరల్: కొండకొడిమలో అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు..


కారేపల్లి: శోభాయాత్రలో నృత్యం చేస్తున్న మహిళలు


ముదిగొండ: అమ్మవారికి పూజలు చేస్తున్న దుర్గామాత మాలధారులు


కొణిజర్లలో..


సత్తుపల్లి: భోజనం వడ్డిస్తున్న కొండూరు సుధాకర్

కేంద్ర బలగాల కవాతు..


సత్తుపల్లిలో కవాతు నిర్వహిస్తున్న కేంద్ర బలగాలు


మధిర పట్టణంలో..

సత్తుపల్లి/మధిర/వైరా: త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసేందుకు బుధవారం పోలీస్ కవాతు నిర్వహించారు. బుధవారం సత్తుపల్లి పట్టణంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి అశోక్‌చక్రవర్తి, ఏసీపీ బి.రామానుజం, సీఐలు మోహన్ బాబు, హనూక్, డివిజన్‌లోని ఎనిమిది మంది ఎస్సైలు, 60 మంది సీఆర్‌పీఎఫ్ బలగాలు, 40 మంది పోలీసులతో పాటు మధిరలోని సీఐ జాటోత్ వసంత్ కుమార్ ఆధ్వర్యంలో కవాతు నిర్వాహించారు. అదే విధంగా వైరాలో ఏసీపీ రెహమాన్, సీఐలు శ్రీనివాసరావు, సాగర్‌నాయక్, అసిస్టెండ్ కమాండెంట్ కులదీప్ సింగ్ పలువురు ఎస్సైలు, సీఆర్‌పీఎఫ్ బలగాలు స్థానిక క్రాస్ రోడ్డు నుంచి శాంతినగర్ వరకు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

బీఎల్ఎఫ్ నుంచి సత్తుపల్లిలో పోటీ చేస్తాం..

సత్తుపల్లిరూరల్: నియోజకవర్గ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైన నేపథ్యాన బహుజనుల రాజ్యాధికారం కోసం బీఎల్ఎఫ్ తరఫున సత్తుపల్లిలో ఎమ్మెల్యే అభ్యర్థిని పోటీకి దింపుతామని ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్‌నాయక్ తెలిపారు. ఇందుకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాలతో పాటు ఎల్‌హెచ్‌పీఎస్ మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. మండలంలోని రేజర్లలో ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు ధర్మసోత్ శరత్ నాయక్ అధ్యక్షతన బుధవారం జరిగిన సమావేశంలో రాజేష్‌నాయక్ మాట్లాడారు. బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా దళిత, గిరిజనులకు మూడెకరాల భూమి పథకాన్ని అమలు చేయలేదని ఆరోపించారు. ఈ సమావేశంలో నాయకులు భద్రు నాయక్, కృష్ణనాయక్, పంతులు నాయక్, దశరథ్ నాయక్, బానోత్ నందునాయక్, మోహన్‌నాయక్, కేశవనాయక్, మరకాల భాస్కర్‌రావు, చిన్న వెంకటేశ్వరరావు, బాసింగ్ నాయక్, ప్రియాంక, సుశీల, మంగమ్మ, రాఘవులు, అహ్మద్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న రాజేష్ నాయక్

దీక్ష విరమణకు బయలుదేరిన మాలధారులు


దీక్ష విరమణకు ఇరుముడితో బయలుదేరిన భవాని మాలధారులు

సత్తుపల్లిరూరల్: మండలంలోని బుగ్గపాడు శ్రీకనకదుర్గాదేవి ఆలయంలో 120 మంది భవాని మాలధారులు 10 రోజుల పాటు భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజలు, అభిషేకాలు, పారాయణాలు, భజనలు నిర్వహించారు. ఈ సందర్భంగా భవాని మాలధారణ భక్తులు బుధవారం ఆలయంలో ఇరుముడి కట్టుకొని దీక్ష విరమణకు విజయవాడలోని శ్రీకనకదుర్గాదేవి ఆలయానికి బయలుదేరారు. ఆలయ నిర్వాహకులు యార్లగడ్డ దయానంద్, ధర్మకర్త సత్యవతిల ఆధ్వర్యంలో పదిరోజుల పాటు భవాని మాలధారణ భక్తులకు నిత్యాన్నదానం నిర్వహించారు. అదే విధంగా ఆలయంలో దుర్గా పరమేశ్వరుల కల్యాణం, బతుకమ్మ ఆటపాటలు, మేళతాళాలు, కోలాట నృత్యాలతో ఘనంగా ముగించారు.

ఆలయానికి వెండి వస్తువులు వితరణ


శ్రీ చెన్నకేశవస్వామి ఆలయానికి వెండి వస్తువులు అందజేస్తున్న బాలకృష్ణ, సౌజన్య దంపతులు

చింతకాని: మండలంలోని శ్రీ చెన్నకేశవస్వామి ఆలయానికి వైరా పట్టణానికి చెందిన వీరపనేని చెన్నయ్య, నాగలక్ష్మి దంపతుల కుమారుడు బాలకృష్ణ, సౌజన్య దంపతులు బుధవారం వెండి వస్తువులను వితరణగా అందించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వారిని అభినందించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు, ఈఓ చుండూరు రామకోటేశ్వరరావు, ఆలయ అర్చకులు ఫణిహారం శ్రీనివాసాచార్యులు, చింతకాని, బోనకల్ మండలాల రైతుబంధు సమితి మండల కన్వీనర్లు పొనుగోటి రత్నాకర్, వేమూరి ప్రసాద్, ఆలయ కమిటీ సభ్యులు ఆకుల చంద్రయ్య, గ్రామపెద్దలు బండి తిరపయ్య, జలగనబోయిన కృష్ణ, షేక్ జానిమియా, ఆలయ జూనియర్ అసిస్టెంట్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం

తల్లాడ: తల్లాడలో అంబేడ్కర్ కమ్యూనిటీహాల్ సాధన కమిటీ సభ్యులు బుధవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. మండలంలోని కిష్టాపురం మామిడి తోటలో సభ్యులు కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆ కమిటీ అధ్యక్షులు మోదుగు ఆశీర్వాదం మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కృషితో.. 30 ఏళ్ల కళ సాకారమైందన్నారు. కమ్యూనిటీ హాల్ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోడూరి వీరకృష్ణ, మేడ బసవయ్య, బోనాసి శ్రీనివాసరావు, ప్రసాద్, తేళ్లూరి చిన్న ఏసు, గొడ్ల వెంకటరత్నం, గొల్లమండల సురేష్, ఇసినేపల్లి వెంకటేశ్వర్లు, తడికమల్ల రమేష్, ఎక్కిరాల నాగేశ్వరరావు, లాలయ్య, కాంపాటి రవి, ఇసినేపల్లి అశోక్, లక్ష్మణ్‌రావు, కృష్ణయ్య పాల్గొన్నారు.

నీతి, నిజాయితీతో పనిచేసిన నాగభూషణం


సంస్మరణ సభలో మాట్లాడుతున్న సాంబశివరావు

బోనకల్: సీపీఐ సీనియర్ నేత జక్కా నాగభూషణం నీతి, నిజాయితీతో పనిచేసి ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించారని పలువురు నాయకులు కొనియాడారు. మండలంలోని ముష్టికుంట్లలో బుధవారం ఏర్పాటుచేసిన నాగభూషణం సంస్మరణ సభలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్‌రావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్‌తో పాటు వివిధ పార్టీల నాయకులు వాసిరెడ్డి రామనాథం, జమ్ముల జితేందర్‌రెడ్డి, మల్లు నందిని మాట్లాడారు. తొలుత ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మధిర మార్కెట్ చైర్మన్ బందం శ్రీనివాసరావుతోపాటు యంగల ఆనందరావు, మందడపు రాణి, తోట రామాంజనేయులు, దాసరి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

గిట్టుబాటు ధర ఇవ్వాలి

కొణిజర్ల: రైతులు పండించిన పత్తికి రూ.15 వేలు గిట్టుబాటు ధర ఇవ్వాలని రైతు సంఘం జిల్లా నాయకుడు షేక్ ఖాసీమ్ అన్నారు. బుధవారం సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో తహసీల్ ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దార్ హుస్సేన్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాభావ పరిస్థితుల్లో పత్తి సగానికి సగం దిగుబడి తగ్గిపోగా రైతులు రూ.4 వేలు నుంచి రూ.5 వేలు పెట్టి కొనుగోలు చేస్తుండటంతో రైతులకు కనీసం పెట్టుబడులు కూడా రావడంలేదన్నారు. కల్తీ విత్తనాలు, ఎరువులు అరికట్టాలన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు బంటు లచ్చన్న, బాషా, ఉపేందర్, దస్రు, గంగన్న, మంగపతి పాల్గొన్నారు.

వైభవంగా కోటమైసమ్మకు బోనాలు

- పోటెత్తిన భక్తజనం
- అమ్మవారికి అభిషేకం, విశేష అలంకరణ

తల్లాడ: తల్లాడలోని కోట మైసమ్మ అమ్మవారికి బుధవారం అత్యంత వైభవంగా బోనాలు సమర్పించారు. కోట మైసమ్మ తల్లి దేవాలయం దశమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని బోనాల జాతర నిర్వహించారు. భక్తులతో ఆలయం కిటకిట లాడింది. భక్త జనం పోటెత్తింది. ఈ సందర్భంగా తల్లాడ పరిసర గ్రామాల భక్తులు, మహిళలు అమ్మవారికి పిండి వంటలు, పొంగళ్లను తయారు చేసి మట్టి కుండకు పసుపు, కుంకుమ పెట్టి, నిమ్మకాయలు, వేపాకు కట్టి కలశంతో బోనం సమర్పించి తమ మొక్కుల తీర్చుకున్నారు. చీర సారెలు సమర్పించారు. ఆలయ ప్రధాన అర్చకుడు కంచెల సతీష్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించి అమ్మవారిని విశేషంగా అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.


ఆలయానికి బోనాలతో వస్తున్న మహిళలు

మరోసారి ఆశీర్వదించండి


సత్తుపల్లిలో ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

సత్తుపల్లి: సత్తుపల్లి బీఆర్ఎస్ అభ్యర్థిగా వచ్చే నెల 9వ తేదీన నామినేషన్ వేయనున్నట్లు ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య తెలిపారు. వచ్చే ఎన్నికల్లో తనను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. పట్టణంలో బుధవారం ఆయన పలు వార్డులు, వ్యాపార సంస్థల్లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సండ్ర మాట్లాడుతూ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధిచెందగా, సత్తుపల్లిలో స్వేచ్ఛగా వ్యాపారం, ఉద్యోగాలు చేసుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించానని తెలిపారు. పట్టణంలో ఎక్కడా మట్టిరోడ్డు లేకుండా సీసీ రోడ్లుగా మార్చి డ్రైయినేజీ వ్యవస్థను మెరుపర్చామని చెప్పారు. అలాగే, అర్బన్ పార్కు, ముస్లింలు, రజకులు, క్రిస్టియన్లకు కమ్యూనిటీ హాళ్లు నిర్మించగా, ఎంపీ బండి పార్థసారధిరెడ్డి సొంత నిధులతో లైబ్రరీ నిర్మించినట్లు తెలిపారు. కాగా, సీఎం కేసీఆర్‌ను ఒప్పించి సత్తుపల్లి జిల్లాగా ప్రకటింపచేస్తామని ఎమ్మెల్యే వెంకటవీరయ్య వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పేరుతో మోసం చేయాలని చూస్తోందని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావుతోపాటు వనమా వాసు, ఎస్.కే.రఫీ, యాగంటి శ్రీను, శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, కొండపల్లి రమేష్‌రెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

అవకాశం ఇస్తే అద్భుతమైన అభివృద్ధి

– మధిర బీఆర్ఎస్ అభ్యర్థి కమల్‌రాజ్


ప్రచార రథానికి పూజ చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి కమల్‌రాజ్

మధిర/మధిరరూరల్: సామాన్యుడు జెడ్పీ చైర్మన్ అయితే పాలన ఎలా ఉంటుందో చూపించామని.. ఇప్పుడు ఎమ్మెల్యేగా అవకాశమిస్తే అన్నిరంగాల్లో అభివృద్ధికి పాటుపడతానని బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ అభ్యర్థి లింగాల కమల్‌రాజ్ తెలిపారు. ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం నెమలి శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆలయంలో కమల్‌రాజు – వసంతరాణి దంపతులు బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. ఎన్నికల ప్రచార రథానికి పూజలు చేశాక భారీ ర్యాలీగా మధిర మండలం రామచంద్రాపురం గ్రామానికి చేరుకున్నారు. అక్కడ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన కమల్‌రాజ్ ఆయన మాట్లాడుతూ ప్రజల ఆశీస్సులతో మధిరలో గులాబీ జెండా ఎగురవేస్తామనే నమ్మకం ఉందని తెలిపారు. కరోనా కష్టకాలంలో తాను ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేస్తే... ఎమ్మెల్యేగా ఎక్కడ ఉన్నారో ప్రజలకు తెలుసునని అన్నారు. తనకు అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో తీర్చిదిద్దుతానని వెల్లడించారు. రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు మాట్లాడుతూ ఎవరు ఎమ్మెల్యేగా ఉంటే మధిర ప్రాంతం అభివృద్ధి చెందుతుందో ప్రజలు ఆలోచించాలని కోరారు. కాంగ్రెస్ గ్యారంటీ పథకాలపై ప్రజలకు నమ్మకం లేదన్నారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు రావూరి శ్రీనివాసరావు, శీలం వెంకటరెడ్డి, బిక్కి కృష్ణ ప్రసాద్, గుర్రం రామారావు, చిత్తారు నాగేశ్వరరావు, కనుమూరి వెంకటేశ్వరరావు, బి.భాస్కర్ రెడ్డి, కె.పెద్ద బుచ్చయ్య, మార్త నరసింహారావు, చావా వేణు, కూనా నరేందర్‌రెడ్డి, రామన్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌తోనే దళితుల అభివృద్ధి


నాయకులను సత్కరిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి మదన్‌లాల్

వైరా: దళితుల అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని బీఆర్ఎస్ నియోజకవర్గ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ అన్నారు. బుధవారం వైరాలో నిర్వహించిన మాదిగ ముఖ్య నేతల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దళితులంతా సీఎం కేసీఆర్ వెంటే ఉంటారని, వారి తలరాతలు మార్చేది సీఎం ఒక్కరేనని అన్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ఎన్నికల మ్యానిఫెస్టో ప్రజలకు మరింత ఉపయోగకరంగా ఉంటుందన్నారు. మాదిగ జాతి ఆత్మ గౌరవాన్ని కాపాడతానన్నారు. కారు గుర్తుపై ఓటు వేసి తనను గెలిపిస్తే కుటుంబ సభ్యుడిలా ఉండి సేవ చేస్తానన్నారు. కార్యక్రమంలో మాదిగ నాయకులు యాతాకుల భాస్కర్, డాక్టర్ కోటయ్య, దారెల్లి పవిత్రకుమారి, తడికమళ్ల నాగేశ్వరరావు, బాణాల వెంకటేశ్వర్లు, మద్దెల రవి, చిలకా కోటయ్య, కోట ఎలీషా, ఆదూరి ప్రేమ్‌కుమార్, దాసరి శ్రీనివాసరావు, వేల్పుల మురళి, నందిగామ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వాములకు భిక్ష ప్రారంభం


అన్నదాతలను సన్మానిస్తున్న ఆలయ కమిటీ నిర్వాహకులు

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని జేవీఆర్ పార్కు ఎదురుగా గల శ్రీహరిహరాత్మజ అయ్యప్పస్వామి దేవాలయంలో బుధవారం నుంచి అయ్యప్ప దీక్షా పరులకు భిక్ష(అన్నదానం) ప్రారంభించారు. 45 రోజుల పాటు ప్రతిరోజు సుమారు 500 మంది భక్తులకు భిక్ష ఏర్పాటు చేస్తున్నట్లు ట్రస్ట్ చైర్మన్ దోసపాటి అమర లింగేశ్వరరావు తెలిపారు. మరిడి చంద్రమోహన్, రజిని దంపతులు అయ్యప్ప భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు బొంతు శ్రీనివాసరావు, గుండు ఉమామహేశ్వరరావు, భీమిశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

చింతకాని: మండలంలోని నేరడ గ్రామంలో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు బుధవారం ఉపసర్పంచ్ గోపాలరావు పంపిణీ చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న మట్టా వేణు, గోగుల వెంకట్రావులకు వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన రూ.54.500 విలువగల చెక్కులను అందించామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు షేక్ దస్తగిరి, మట్టా రవి, పెద్దసైదా తదితరులు పాల్గొన్నారు.

సభను జయప్రదం చేయండి

సత్తుపల్లి: నవంబర్ 1న కల్లూరులో నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ.. బీఆర్ఎస్ నాయకులు మండలంలో బుధవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ మేనిఫెస్టోను వివరించి.. ఎమ్మెల్యే సండ్రను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలెపు రామారావు, జెడ్పీటీసీ సభ్యుడు కట్టా అజయ్‌కుమార్, రైతు సమితి కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు,, జెడ్పీటీసీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ ఇస్మాయిల్, బీఆర్ఎస్ నాయకులు ప్రసాద్, కృష్ణ, వెంకటేశ్వరావు, రామకృష్ణ, ప్రసాద్, రవి, శ్రీనివాసరావు, రాజు, కమ్లి, నరసింహారావు, బాలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గ్రామ కమిటీ ఎన్నిక


గ్రామశాఖ అధ్యక్షుడిని నియమిస్తున్న దృశ్యం

వైరారూరల్: మండలంలోని పాలడుగు గ్రామంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వరరావు, ఇరుపార్శపు భాస్కర్‌రావుల ఆధ్వర్యంలో బుధవారం ఆ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆనంతరం పాలడుగు గ్రామశాఖ కమిటీ అధ్యక్షుడిగా ఆరేపల్లి సీతరాములను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు షేక్.లాల్ మహ్మద్, ఉపసర్పంచ్ గుండెపోగు జాన్, వెంకటరెడ్డి, రామకృష్ణ, మంగయ్య పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘించొద్దు..


ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న మండల వ్యవసాయాధికారి పల్లెల నాగయ్య

చింతకాని: ఎరువులు, పురుగు మందుల దుకాణదారులు తమ నిబంధనలను ఉల్లంఘించొద్దని మండల వ్యవసాయాధికారి పల్లెల నాగయ్య అన్నారు. బుధవారం మండలంలోని లచ్చగూడెం, నేరడ గ్రామాల్లోని ఎరువులు, పురుగు మందుల దుకాణాలను తనిఖీ చేశారు. దుకాణాల్లోని ఎరువుల లైసెన్సులు, స్టాకు రిజిష్టర్లు, రశీదు పుస్తకాలు, పీసీలు, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దుకాణాదారులు మందులను ఎమ్మార్పీ ధరకే విక్రయించాలని, రసీదులు తప్పక ఇవ్వాలన్నారు. మందులకు సంబంధించిన స్టాకు వివరాలను ఎప్పటికప్పుడు వ్యవసాయ శాఖకు తెలియజేయాలని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తర్ణాధికారులు పాల్గొన్నారు.

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

కె. ప్రదీప్ కుమార్, ACM - 70132 21824 | రమేష్, ACO - 9059115968
ఖమ్మం ఎస్. ఉపేందర్ - 99591 24151 | ఖమ్మం-1 కె. సురేష్ - 90631 99777
పాలేరు ఎం. రామకృష్ణ - 85220 39990 | మధిర వీరబాబు - 98498 64638
వైరా ఐ. రాందాస్ - 98898 81843 | సత్తుపల్లి జి. బాబు - 79979 58225
టోల్‌ఫ్రీ నెం. : 1800 270 1083

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎన్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600
రవికుమార్ - 99499 27792
ఎస్. జయరాజు - 96528 68642